


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 22 జూన్ 2025

పేజీలు 8


## ఆధ్యాత్మికతకు..ప్రశాంతతకు ఆరోగ్యానికి మూలం

# యోగా

- యోగా పరమార్థాన్ని ప్రపంచానికి చాటిన యోధుడు మోడీ
- మరుగున పడిన ప్రాచీన యోగాకు వన్నెతెచ్చిన ప్రధానమంత్రి
- నంద్యాలలో యోగాంధ్రతో మరింత ప్రాచుర్యం
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మికతకు...ప్రశాంతతకు...ఆరోగ్యంతో పాటు జీవాత్మ పరమాత్మ కలయిక చేస్తూ మనిషి జీవితాన్ని ఎంతో మధురంగా తీర్చిదిద్దే సత్తా యోగాసనాలు, ప్రాణాయామంకు ఉందని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2014లో ప్రపంచ యోగా దినోత్సవం జూన్ 21గా ప్రాచుర్యం పొందేలా కృషి చేశారు.

మిగతా 2లో



విద్యార్థుల యోగ విన్యాసాలు



నిలబడి యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, అధికారులు



యోగాసనాలు వేసిన కలెక్టర్ రంజిత్ బాషా ,అధికారులు

జాతీయ జెండా చేతపట్టి యోగాసనాలు వేసిన విద్యార్థులు





యోగాసనం వేసిన అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి ప్రసన్న

- ప్రతి పౌరుడు నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి
- జిల్లాలో విజయవంతంగా యోగాంధ్ర కార్యక్రమం
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయయోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 2లో

## ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం

# యోగాంధ్ర



యోగాసనాలు వేసుకున్న జిల్లా ఎస్పీ



యోగాంధ్రలో పాల్గొన్న ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు, మహిళలు

# తప్పెవరిది..?

- కర్నూలు జిల్లా ఆదోనిలో కులం కుంపటి..!
- నీవు క్రిస్టియనా.. అని సర్పంచ్‌ను నిండు సభలో ఎమ్మెల్యే పార్థన్న అడగడం..
- సొంత పార్టీ సర్పంచ్‌నే అవమానించడం..
- ఎస్సీ సర్పంచును కాళ్ళ కింద నిలబెట్టుకోవడం..
- తన ఉనికి కోసం దళిత సంఘాల నేతలను అనుకూలంగా మల్చుకోవడం..
- ఆత్మగౌరవం కోసం దళిత సంఘాల ఆరాటం..
- చోద్యం చూస్తున్న బిజెపి అధిష్టానం..
- ఆదోనిలో ఎందుకీ రాజకీయం..



6లో

ఎమ్మెల్యే కాళ్లు కాడ నిలబడిన బిజెపి సర్పంచ్ చంద్రశేఖర్

## సర్వే చేయాలంటే

# సమర్పించాల్సిందే..!

- మండల సర్వేయర్ పై ముడుపుల ఆరోపణలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుల వెల్లువ



ఉన్నతాధికారికి ఫిర్యాదు చేస్తున్న రైతులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** రైతుల పొలాల హద్దులు చూపవల్సిన సర్వేయర్ అవినీతి హద్దులు దాటుతుందట. అడిగిన కాటికి ఇవ్వకుంటే పొలంల అడుగు కూడా పెట్టనని తేల్చి చెప్పేస్తున్నాడట ఆయన. ఆయన వైఖరితో నిత్యం తహశిల్దార్ కార్యాలయంలో రైతులతో

మిగతా 2లో

## మేకల మందపై

# చిరుత దాడి



చిరుతపులి అడుగులను పరిశీలిస్తున్న పోలీసులు

**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండలంలోని గని గ్రామానికి చెందిన ఎల్లయ్య గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో గుమ్మడికొండ ఆవరణలో రాచమ్మ తోట సమీపాన

మిగతా 2లో



చిరుత దాడిలో మృతి చెందిన మేక

# ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం యోగాంధ్ర

(మొదటి పేజి తరువాయి)



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ

ఈ యోగాంధ్రలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిఈఓ శామ్యూల్ పాల్‌లతో యోగాభ్యాసకులు మునిస్వామి యోగాసనాలు చేయించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని అందుకే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మన రాష్ట్రంరికార్డు సృష్టించిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2కోట్ల39లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందులో అత్యధికంగా కర్నూలు జిల్లా నుండి 12లక్షల76వేల మందిని రిజిస్ట్రేషన్ చేయగలిగామన్నారు. నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని ఆయన అన్నారు. విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని దాదాపు 5287వెన్యూలలో శిక్షణ కార్యక్రమం ఇచ్చారన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో యోగా పోటీలు నిర్వహించామని జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో కూడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశామన్నారు. ప్రతి పౌరుడు నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం మధ్యలో సిఎం ఆదేశాల మేరకు సిఎంఓ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఆన్‌లైన్ ద్వారా ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ద్వారా ప్రభుత్వం నుండి మెమొంటోను అందుకున్నారు. యోగా కార్యక్రమంలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినందుకు ఈ అవార్డును అందచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఔట్‌డోర్ స్టేడియంలో 5వేల మందితో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా మూడు పర్యాటక ప్రదేశాల్లో కూడా 2,300మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి జాయింట్ కలెక్టర్ వరకు అందరు నెలరోజుల పాటు కృషి చేశారని ఈ సందర్బంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలిపారు. యోగాను ఆపకుండ ప్రతిఒక్కరు నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అనంతరం యోగాలో పాల్గొన్న ప్రతి పౌరుడు సర్టిఫికేట్ తీసుకోవాలని తెలిపారు. అనంతరం కమీషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో నిర్వహిం చిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, మహిళలు, అధికారులందరికిప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి ప్రసన్న చేసిన యోగాసనాలు చూపరులకు ఆకర్షణగా నిలిచాయి. తదనంతరం 3వ శనివారం కావడంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, డిఎస్పీ మహబూబ్ బాషా, విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి. కలెక్టరేట్‌లో పలు శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆసనాలు వేస్తున్న జేసీ

# సర్వే చేయాలంటే సమర్పించుకోవాల్సిందే..!

(మొదటి పేజి తరువాయి)




మండల సర్వేయర్ కార్యాలయం

ఏదో ఒక పేచీ ఉండనే ఉంటుంది. అయిన కానీ ఆయన పై చర్యలకు ఎవ్వరూ ఉపక్రమించటం లేదు, కనీసం పద్దతి మార్చుకోమని కూడా చెప్పే వారు కరువవ్వడంతో ఆయనదే ఇష్టారాజ్యం అయిపోయిందంట డోన్ మండల సర్వేయర్ జగదీష్‌పై అవినీతి ఆరోపణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే సర్వేకు రాడని రైతులు ఆరోపిస్తున్నారు. అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అనే చందాన వ్యవహరిస్తున్న ఆయన కవర్లు సమర్పించుకునే బడా రియల్టర్లు, రాజకీయ నాయకుల పొలాల సర్వేకు అయితే ఆఘమేఘాల మీద వెళ్ళి రిపోర్టు సమర్పిస్తాడని అదే ఏమి ఇచ్చుకోలేని పేద రైతుల పొలాలు సర్వే చేయాలంటే వారి చెప్పులు అరిగేలా తిరగాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా భూమి విలువను బట్టి మరీ రేటు నిర్ణయిస్తాడనే ఆరోపణలు సైతం ఆయనపై ఉన్నాయి. ఇటీవల భూ రీసర్వే పై సమీక్షించటానికి వచ్చిన జిల్లా భూములు సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ ముందర ఆయన బాధిత రైతులు ఫిర్యాదుల వెల్లువ గుప్పించారు. ఆయనపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఉన్నతాధికారులు తిరిగి మరీ ఆర్‌డిఓ కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్ సమక్షంలో విచారణ చేపట్టగా రైతులు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోలేక ఆయన నీళ్ళునమిలారట. శ్రీశైలం నుంచి డిప్యుటేషన్‌పై డోన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన వారం క్రితం జరిగిన బదిలీల్లో డోన్‌లో రెగ్యులర్ పోస్టింగ్ దక్కించుకున్నారు. తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న ఉద్యోగిని తిరిగి అదే చోట కొలువు దీరడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన వైఖరితో పాలకులకు సైతం కొంత చెడ్డపేరు వస్తుందంటూ పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు, వివరం తెలిసిన నాయకులు ఏమి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

# మేకల మందపై చిరుత దాడి

(మొదటి పేజి తరువాయి)

ఎల్లయ్య తనకున్న 150 మేకలను తీసుకొని మేపటానికి వెళ్ళాడు. ఆ సమీపంలో ఉన్న చిరుత పులి మేకపై దాడి చేసింది. మేకల యజమాని ఎల్లయ్య భయముతో పరుగులు తీశాడు. ఈవిషయాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగా స్పందించిన ఫారెస్ట్ అధికారులు జి కిరణ్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, జి హనుకుమార్, గని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అబ్దుల్ కలాం గోరకల్ బీట్ ఆఫీసర్ సంఘటన స్థలానికి చేరుకొని చిరుత పులి పాదాలను గుర్తించి ఉన్నత అధికారులకు నివేదికను పంపించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చిరుత పులి అని నిర్ధారించడంతో ఫారెస్ట్ అధికారులు ఆ సమీపంలో పొలాలకు వెళ్లే రైతులకు మరియు మేకలను వేయటానికి వెళ్లే వ్యక్తులకు తగు సలహాలు ఇచ్చారు. చిరుత పులి తిరిగే ప్రదేశాలలో జాగ్రత్తగా ఉండాలని ఏదైనా చిరుతపులి కనబడితే ఫారెస్ట్ అధికారులకు తెలియపరచాలని ప్రజలకు తెలియజేశారు.

## జూనియర్ సివిల్‌కోర్టులో
# యోగా దినోత్సవం

**బనగానపల్లెరూరల్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శనివారంనాడు బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్టు నందు న్యాయమూర్తి ప్రతిమ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు తిరుమలయ్య యోగా యొక్క ఆవశ్యకతను బోధించారు. పలువురు న్యాయవాదులు యోగాసనాల్లో పాల్గొన్నారు.



## కెవిఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో యోగాంధ్ర వేడుకలు

**డోన్, మేజర్‌న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కర్నూలు నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.లాలెప్ప ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమానర్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశంతో గత 21 రోజుల నుండి కళాశాల విద్యార్థుల చేత ప్రతిరోజు ఒక గంట యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారతదేశం అని, నేడు 192 దేశములలో యోగా ఒక జీవన విధానంగా మారిందని, నేడు విశాఖపట్నంలో దాదాపు 5లక్షల మందితో నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. అనంతరం స్థానిక రామచంద్ర మిషన్ వారు గత 20 రోజులుగా విద్యార్థులతో ధ్యానం యోగా తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చినందుకు వారిని శాలువాలతో సత్కరించారు. సీనియర్ అధ్యాపకులు ప్రభుచరణ్, హర్షవర్ధన్, విద్యార్థినీలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# హాలహర్వి ఎస్సైగా మారుతి బాధ్యతలు

**హాలహర్వి, మేజర్ న్యూస్ :**



హాలహర్వి మండల ఎస్సైగా మారుతి శనివారం భాధ్యతలు చేపట్టారు. గతంలో హొలగుంద,దేవనకొండ మండలాల్లో ఎస్సైగా భాధ్యతలు చేపట్టిన మారుతి అనంతరం చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు.అక్కడ విఆర్ లో ఉన్న ఎస్సై ను హాలహర్వి ఎస్సైగా బదిలీ చేశారు.మండలంలో శాంతి భద్రతలు అదుపులో ఉంచుతానని ప్రజలు తమ సమస్యలను నేరుగా స్టేషన్‌కు వచ్చి పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు.

# ఆధ్యాత్మికతకు..ప్రశాంతతకు ఆరోగ్యానికి మూలం యోగా

(మొదటి పేజి తరువాయి)

ఎంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వైద్య విధానం ఎన్నో పుంతలు తొక్కుతున్నా యోగకు అంత ప్రాచుర్యం పొందుతుందంటే దానికి అంత మహాత్యం ఉంది. ప్రాచీన భారతీయ సంస్కృతికి నిలువుటద్దంగా యోగను పేర్కొనవచ్చు. పతంజలి మహార్షి కంటే పూర్వం ఎంతో మంది రుషులు రాబోయే కాలాన్ని గుర్తించి మానవాళికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామాన్ని 84లక్షల ఆసనాలుగా గ్రంథాల్లో రచించారు. అయితే తరువాత కాలంలో పతంజలి మహర్షి ఆ గ్రంథాలను క్రోడీకరించి మానవుడి శరీరానికి అవసరమైన కొన్ని ఆసనాలను మాత్రమేనని గుర్తించి మానవాళికి అందించారు. అయితే గతంలో యోగ అంటే ఒక మతానికి సంబంధించినది అని ఎవరు కూడా అంత మక్కువ చూపేవారు కాదు. అయితే ఇటీవల కాలంలో యోగాసనాలు, ప్రాణాయామం వల్ల మనిషి జీవితం మారిపోతుందని గుర్తించడంతో కొంత ప్రజల్లో అవగాహన పెరిగింది. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నరేంద్ర మోడీ ప్రాచీన యోగాకు మరింత ప్రాచుర్యం తేవడంతో ఇది మతానికి సంబంధించినది కాదని తెలుసుకున్న అన్ని మతాల వారు యోగాసనాలలో పాలుపంచుకుంటూ తమ ఆరోగ్యాన్ని పదిలం చేసుకునే దిశగా వెళ్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు గుర్తింపు తెచ్చిన మోడీ 2025లో మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో యోగాంధ్ర పేరుతో నెల రోజుల పాటు యోగాకు మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు సఫలీకృతులయ్యారు. ఇందులో భాగంగా శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ నేతృత్వంలో యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగా ప్రక్రియను అనునిత్యం భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విశాఖ నుంచి లైవ్ ద్వారా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని వీక్షిస్తూ యోగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, జిల్లా ఎస్పీప అధిరాజ్ సింగ్‌రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు భారీ సంఖ్యలో దాదాపు 5500 మంది హాజరై యోగాసనాలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్రలో మే 21 నుంచి ఈనెల 21వరకు జిల్లా వ్యాప్తంగా యోగాకు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,500ప్రదేశాల్లో దాదాపు 9లక్షల మంది యోగాంధ్రలో పాల్గొని యోగాసనాలు వేశారని తెలిపారు. పతంజలి, రామచంద్రమిషన్, యోగా చైతన్యమండలి, తదితర సంస్థల నుంఇ యోగా శిక్షకులచే గ్రామ, మండల స్థాయిలో అనేక మందికి శిక్షణ ఇచ్చి యోగాంధ్రలో ప్రజల చేత యోగాసనాలఉ వేయించడం జరిగిందన్నారు. యోగాపై జిల్లాస్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించామన్నారు. మన జిల్లాలో తయారు చేసిన వీడియోకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. బనగానపల్లి బృందం తయారు చేసిన వీడియోకు రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యం పదిలంగా చూడాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనను ప్రజలలోకి తీసుకుని వెళ్లడానికి జిల్లా యంత్రాంగం కృషి చేసిందన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, కమిషనర్ శేషన్న, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ యశోధర, ఆర్డీవో విశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.



యోగ శిక్షకులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

# కెఎంసిలో స్వచ్ఛాంధ్రాదివాస్


స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న డా చిట్టి నరసమ్మ


స్వచ్ఛాంధ్రలో డిఎంఅండ్‌హెచ్‌ఓ శాంతికళ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కాలేజీలో కాలేజీ ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్రా-స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే డిఎంఅండ్ హెచ్‌ఓ కార్యాలయంలో డాక్టర్ శాతికళ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్ర పరచడం, పర్యావరణం కోసం మొక్కలు నాటం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ భాగంగా ప్రతి నెల మూడో శనివారాన్ని స్వచ్ఛ దివాస్‌గా పరిగణిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సెంటర్ల వద్ద పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని, ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించుకుని పచ్చదనాన్ని పెంపొందించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సాయి సుధీర్, ప్రొఫెసర్, హెచ్‌ఓడిలు డా మంజుల భాయి, డా శోభారాణి, డా సోమశేఖర్, డా అరుణ, డా విజయ్‌బాబు, డా నాగ ప్రకాష్, డా ఉమ మహేశ్వర ప్రసాద్, డెమో శ్రీనివాసులు శెట్టి, హేమసుందర్, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్రా..స్వచ్ఛాంధ్రా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరు భాగస్వామ్యులై పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు. మొదటి కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాల్ ఆవరణలో చెత్తా చెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యకలాయాలు, పబ్లిక్ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మాసం యోగాంధ్ర కార్యక్రమాలతో పాటు క్లీన్ మైండ్ అనే స్కీమ్, నీరు నీరు ద్వారా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం డిఆర్‌ఓ రాము నాయక్, వివిధ విభాగాలు సూపరింటిండెంట్‌లు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.


స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి

# ఆత్మీయ మిత్రుడిని కోల్పోయా

**– కోడుమూరు వైసిపి ఇంఛార్జ్ డా. ఆదిమూలపు సతీష్**



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని దిగువపాడు గ్రామ వైసిపి నాయకులు దస్తగిరి తమ్ముడు వెంకటరాముడు తనకు మిత్రుడని ఆయన మరణించడంతో ఆత్మీయ మిత్రుడిని కోల్పోయానని కోడుమూరు వైసిపి ఇంచార్జ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. వెంకటరాముడు గత 15రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు శుక్రవారం ఆయన పెద్దకర్మ సందర్భంగా ఆదిమూలపు సతీష్ వెంకటరాముడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న జ్ఞాపకాలను సతీష్ నాయకులతో పంచుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు జడ్పిటిసి మౌలాలి, కర్నూలు మండల ఉపాధ్యక్షులు నెహమియా, కోడుమూరు యువజన విబాగ అధ్యక్షులు ఎంకె వెంకటేష్, కర్నూలు మండల కన్వినర్ మోహన్ బాబు, వీరభద్రారెడ్డి, సురేష్, ప్రసాదు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


రోడ్డు భద్రతపై అవగాహణ కల్పిస్తున్న పోలీస్ అధికారులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా సూచనలతో జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధివలో సంబంధిత పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.

# నిర్లక్ష్యపు అధికారులు..



**దేవనకొండ మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేం దుకు ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనంటూ మహిళలకు పెద్ద పీఠను వేస్తూ పలు పథకాలను ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలలోని ప్రజలకు ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళికలను రూపొందిం చింది. అయితే తమ పనుల నిమిత్తం సచివాలయాలకు వస్తున్న ప్రజలకు మాత్రం సచివాలయ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. వచ్చిన వారికి సరైన సమాధానం ఇవ్వకపోవడమే కాకుండా వారిని చీఢ పురుగులా చూస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో బాగంగానే శనివారం దేవనకొండలోని సచివాలయంలో కనీస మర్యాదను మరచిన సిబ్బంది తమ పక్కన కాళీ కుర్చీలు ఉన్నప్పటికీ మహిళలను గౌరవించాలనే సాంప్రదాయాన్ని మరచి ప్రవర్తిస్తున్నారు. అంతే కాకుండా తమ వ్యక్తిగత పనులు తమ మొబైల్‌లో చూసుకుంటూ లబ్దిదారులను గంటల తరబడి నిలబెడుతున్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక సాయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 38వ వార్డు వైఎస్సార్ నగర్‌లో నివాసం ఉంటున్న పేద ముస్లీం కుటుంబానికి వార్డు టీడీపీ ఇన్‌చార్జ తాటికొండ బుగ్గరాముడు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌ల ఆదేశాల మేరకు 38వ వార్డులో పేద ముస్లీం సోదరుడు అల్లాబకాష్, వహిదాబి దంపతుల కుమార్తె వివాహానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తనవంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 3 సంవత్సరాలుగా తాను ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గరాముడిని వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహే ష్ బాబు, చిన్నరాముడు, మోజేష్, ఇమామ్ హుస్సేన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి


మొక్కకు నీరు పోస్తున్న కమీషనర్

**కర్నూలు మేజర్‌న్యూస్ :** నగరం లో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. శనివారం స్వర్ణాం ధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ ఒడ్డున నూతన పాకెట్ పార్కులో మొక్కలు నాటారు. అలాగే 500మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లా డుతూ ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక్కో అంశం మీద ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో ప్రణాళిక రూపొందించుకుని మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, హర్టికల్చర్ ఏడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే ప్రజా ఫిర్యాదుల వేదికను సద్వినియోగం చేసుకోండి – కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 23న రేపు(సోమవారం) జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల వేదిక జరుగుతుందన్నారు. అర్జీల సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చని, అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడానికి 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పార్కు స్థలాన్ని ఖాళీ చేయాలి

**– అర్హతలు బట్టి ఇళ్లు మంజూరు చేస్తాం – అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని పరిశీలించిన జెసి**


అన్యాక్రాంతమైన స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి, అధికారులు

**కర్నూలు మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 19వ వార్డు నాల్గవ తరగతి ఉద్యో గుల కాలనీ యల్‌పి నంబర్ 116/89లో అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి నవ్య, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్‌లు శనివారం పరిశీలించారు. పార్కు స్థలంలో నివాసముంటున్న వారితో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. పార్కు స్థలంలో నివాసాలు ఏర్పాటు చేయడం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని ఖాళీ చేయాలని వివరించారు. అక్కడున్న ప్రజల అభ్యర్థన మేరకు గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటే అర్హతలు బట్టి మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్యాక్రాంతమైన పార్కు స్థలాల యందు ప్రస్తుతం ఉన్న స్థితి గతులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, విఆర్‌ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**– సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ప్రభుత్వ వైద్యశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆసుపత్రి కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతిఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా. శివబాల నగాంజన్, డా కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎస్‌పి బాలు జయంతి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సినిమా నేపథ్య గాయకులు, పద్మవిభూషణ్ ఎస్‌పి బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు నేడు(ఆదివారం) టీజీవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఓబులయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంగీత విభావరి హైదరాబాదు గాయకులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గాయనీ, గాయకులు టి బాల కామేశ్వరరావు, టి హనుమంతరావు, రాధిక, ప్రియాంకలు ఉన్నట్లు తెలియజేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన తహశీల్దార్


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తహశీల్దార్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు బాలనాగిరెడ్డిని మంత్రాల యం తహశీల్దార్ రమాదేవి శనివారం రాంపురం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువ కప్పి సన్మానించారు. రైతులు, ప్రజలు తమ వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంకు వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేసేవిధంగా సేవలందించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వీరితోపాటు వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు భీమారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి, ఉన్నారు.

సూర్య
ఆదివారం | 22 జూన్ 2025

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ లో హెచ్ఎం రఫీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యోగా గురువు ఎర్రం వెంకటాద్రి విద్యార్థులకు యోగా గురించి వివరించి, యోగ ఆసనాలు వేయ


యోగా గురువు వెంకటాద్రిని సన్మానిస్తున్న దృశ్యం

డం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు వెంకటాద్రిని అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తరపున శాలువా పూలమాలతో సత్కరించి అపుస్మ జ్ఞాపిక తో గౌరవించి యోగాంధ్రకు స్ఫూర్తిగా నిలిచారు. యోగా గురువు ఎర్రం వెంకటాద్రి మాట్లాడుతూ విద్యార్థులకు యోగభారతదేశంలో పతాంజలి గురువుతో ప్రాముఖ్యత పొందిందన్నారు. యోగ వలన శారీరిక స్వస్థత, మానసిక ప్రశాంత ప్రశాంతత మరియు శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడమే యోగ అన్నారు. ఈసందర్భంగా అపుస్మ అధ్యక్షులు అమీర్ భాష మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలోయోగ ప్రాముఖ్యతను వివరించారు నాగేంద్ర, మున్వార్,కెవిజయలక్ష్మి రాజ్యలక్ష్మి అశ్విని ఆర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**-ఒక్కే సమయానికి యోగ ప్రారంభం**
**-యోగాలో పాల్గొన్న అధికార యంత్రంగాం**


యోగ గురువు సోమేశ్వరరెడ్డిని సన్మానించిన అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం మండల అధికారులు ఘనంగా నిర్వహించారు. మండలంలో అన్ని పంచాయతీల వారిగా గ్రామస్థాయి అధికారులు యోగ దినోత్సవం నిర్వహణకు కేటాయించిన స్థలలో ఉదయం ఏడు గంటలకు యోగ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, యువత,మహిళలు రిజిస్ట్రేషన్ వారిగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యోగ గురువులను అధికారులుశాలువతో సన్మానించారు. అనంతరం మండల నోడల్ అధికారి మాట్లాడుతూ నెల రోజుల పాటు యోగ గువుల శిక్షణలో యోగసనాలు నేర్చుకున్నవారు నేడు వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేశారన్నారు. ఇదే విదంగా ప్రతి రోజు యోగాను జీవితంలో భాగం చేసుకువాలని సూచించారు. యోగద్వారా జీవితంలో మానసిక,శరీరక ఆరోగ్యం లభిస్తుందని మానసికంగా దృడంగా వుండి ఆలోచన శక్తి పెరిగి అలసట, ఒత్తిడిని జయిస్తుందని అందుకు ప్రతి ఒక్కరు యోగాను క్రమం తప్పకుండ చేయాలనీ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు.

# తప్పేవరిది..?

(మొదటిపేజి తరువాయి..)

**తెలుగు రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు జిల్లా లో కులం కుంపటి రాజు కుంది. ఆదోని ప్రాంతం అట్టుడికి పోతుంది. కులం కుంపటితో కుమిలిపోతుంది. మతం మత్తులో మునిగిపోయింది. సాక్షాత్తు ఎమ్మెల్యే గారే కులం, మత్తు కుంపటినీ రాజేశారు. తన కాళ్ళ కింద పాతిపెట్టారు. తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కుల సంఘాల నేతల మధ్య చిచ్చు పెట్టారు. అన్నదమ్ముల్లా మెలగాల్సిన వారి మద్దనే విభేదాలు రాజేశారు. తన పబ్బం గడుపుకోవడానికి ప్రతిపక్షాల నేతల పై నింద వేస్తున్నారు. దళిత, క్రిస్టియన్ సమాజాన్ని కంట తడి పెట్టించిన వైనం పై సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం..**

**ఆదోని,మేజర్న్యూస్:** ఆదోనిలోరాజకీయంఅద్వానంగామారింది. కుల,మత రాజకీయాలకు వేదిక అయ్యింది. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి పెట్టిన చిచ్చు షెడ్యూల్ కులాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది. నిండు బహిరంగ సభలో ఒక దళిత సర్పంచ్కు అవమానం జరిగింది. ఇందుకు స్వయాన ఎమ్మెల్యే నోట నుంచి వచ్చిన మాట తీరు కారణంగా మారింది. ఆదోని మండలం డానాపురంలో జరిగిన కూటమి ఏడాది సంవత్సరాల సంబరాల సభలో కుల, మతాల ప్రస్తావన ఆయా వర్గాల జీవితాలను తీవ్రంగా క్రుంగదీసింది. దీంతో ఆదోని ప్రాంతం అట్టుడికి పోతోంది. దళిత, క్రైస్తవ, ముస్లీం మైనార్టీ సంఘాల నేతలే కాక ఉభయ వామపక్ష పార్టీల నేతలు ఆందోళనకు దిగారు. డానాపురంలో సర్పంచ్ చంద్రశేఖర్ ను కులం పేరుతో అవమానించడమే కాకుండా తమ కాళ్ళ కింద నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకురాలు గుడిసె కిష్టమ్మ ఇంతటితో ఆగలేకపోయారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాల రాజకీయంగా మార్చారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి దళిత నేతలు అరువుగా తెచ్చుకుని దళిత సంఘాలఉద్యమాలను నీరుగారిచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేశారు.

**ఎమ్మెల్యేకు ఇది తగదు :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే పార్థసారధికి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ఒక గ్రామ సర్పంచును అందులోనూ దళితుడైన చంద్రశేఖర్ను కులం సాకు చూపి గుడి మెట్లు ఎక్కించక పోవడమే కాకుండా తమ కాళ్ళ కింద నిలబెట్టడం, వాళ్లు ఎస్సీలు కాబట్టి గుడి మెట్లు ఎక్కరని చర్చించుకోవడం దీనికి తోడు ఎమ్మెల్యే నోటి నుంచి నీవు క్రిస్టియన్ మతమా అని అనడం వివాదానికి కారణభూతమైంది. వైసీపీ పార్టీ నుంచి బిజెపిలోకి చేరిన సర్పంచ్ చంద్రశేఖర్ ను స్వంత పార్టీ ఎమ్మెల్యే ఇలా అవమానించడం హేయమైన చర్య అని బిజెపి నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన ప్రజా ప్రతినిధిగా ఉంటూ ఎమ్మెల్యే పార్థసారథి వ్యవహరించిన తీరు ఆయన కుల, మత పిచ్చికి అద్దం పడుతుందని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు ఘాటుగా విమర్శించారు. ఆయనను ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అలా అణగారిన వర్గాలను అణుగదొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలగజేసుకుని పార్థసారథి ఎమ్మెల్యే సభ్యత్వను రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు.


దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న నేతలు (ఫైల్ ఫోటో)

# పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో శనివారం పిచ్చికుక్క వీరంగం సృష్టించి గాయపరించింది. బెళగల్ కేంద్రంలో ఇటుకల బట్టీలో పనిచేసే వ్యక్తిని మొదట కరచి, అనంతరం మండల కార్యాలయాల సమీపంలో వ్యక్తిగత పనిపై వచ్చిన కొత్తకోట యువకుడు మధు, వెలుగు సిసి శ్రీనివాసులు, బెళగల్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్తో సహా పలువురిపై దాడి చేసి గాయపరిచి పరారైంది. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వీరికి స్థానిక ప్రభుత్వ హెల్త్ సెంటర్ వైద్యుడు మిథున్ రెడ్డి వైద్యం అందించారు.


పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారికి చికిత్స అందించిన డా., మిథున్ రెడ్డి

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవంను శనివారం ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాగలమర్రి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చింతలచెరువు ప్రధాన ఉపాధ్యాయులు జీవయ్య, సుబ్బరాయుడు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా ఎంపీడీవోప్రధానోపాధ్యాయులు యోగా యొక్క ప్రాముఖ్యతను మరియు యోగా వలన కలిగేలాభాలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులతో కలిసి ఆసనాలు ప్రాణా యామం ధ్యానం మొదలగు యోగా కార్యక్రమాలను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పిడి దాదా పీర్ మరియు ఉపాధ్యాయులు విద్యా ర్థులు కలిసి యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి పరిస రాల పరిశుభ్రత కొరకు ర్యాలీ మరియు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుగ్గలిలో ఘనంగా యోగా దినోత్సవం

**ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి.. మాజీ జడ్పిటిసి వరలక్ష్మీ**



శ్రీ శక్తి భవనం ఆవరణంలో యోగ నిర్వహిస్తున్న మహిళలు,మొక్కలు నాటుతున్న మాజీ జడ్పిటిసి వరలక్ష్మీ

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తిట్లు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం శనివారము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి వరలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా యోగా డేను ఘనంగా జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వాలు యోగ దినోత్సవం సక్రమంగా జరపక పోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో యోగా దినోత్సవం జరుపుకోవడం అభినందనీ యమన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపీపీ విజయభాస్కర్,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీవో శ్రీహరి, హెచ్ఎం ఆగస్టిన్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసిల్దార్ రవి, డిప్యూటీ తహసిల్దార్ సుదర్శనం, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి వీఆర్వో నవీన్ పటేల్ రెడ్డి అలాగే శ్రీ శక్తి భవనం ఆవరణంలో ఏపీఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా యోగ డేని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జరిగింది.

# డ్రైవర్ సంజీవుని పరామర్శించిన బి.సి రాజారెడ్డి


సంజీవుడిని పరామర్శిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె గ్రామ పంచాయితీలో డ్రైవర్గా పని చేస్తున్న సంజీవుడిని పట్టణం మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి శనివారంనాడు పరామర్శించారు. ఇటీవల సంజీవుడు అనారోగ్యానికి గురై కర్నూలులోని ప్రవేటు ఆసుపత్రి నందు చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బి.సి రాజారెడ్డి పంచమపేటకు వెళ్లి సంజీవుడిని పరామర్శించారు. వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.

# పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటు పడతాం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామంలో టీడీపీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని నూతనంగా పెద్దనేలటూరు గ్రామాధ్యక్షుడిగా ఎన్నికైన సోమన్న నాయుడు అన్నారు. నూతనంగా గ్రామాధ్యక్షుడిగా ఎన్నికైన సోమన్న నాయుడు శనివారం గ్రామ టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ని గజమాలతో ఘనంగ సన్మానిం చారు. మండలంలో గ్రామాలలో టీడీపీ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే బీవీ పెద్దనేలటూరు కార్యకర్తలకు సూచిం చారు. ఈ సందర్భంగా సోమన్న నాయుడు మాట్లాడుతూ తనను టీడీపీ గ్రామాధ్యక్షుడిగా ఎన్నిక చేసి ఎమ్మెల్యే బీవీకి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు బసవరాజు, శేషప్పనా యుడు, శివరాముడు, ఎర్రన్న, రాముడు, గోపాల్, హాజీ, నాగన్న, నాగేష్, ఆనంద్, రాజశేఖర్నాయుడు, రవికుమార్నా యుడు, రామయ్య, బాబునాయుడు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బీవీ, ఏవీ సుబ్బారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

# మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం



**గడివేముల,మేజర్‌న్యూస్ :** మానసిక ప్రశాంతతకు శరీరక ఉల్లాసానికి, మంచి ఆరోగ్యనికి యోగా దివ్య ఔషధం మాదిరిగా పనిచేస్తుందని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరెస్పాండెంట్ రామేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వర రావు మాట్లాడుతూ యోగ అనే పదానికి విశ్వ చైతన్యంతో లేదా పరమాత్మతో వ్యక్తిగత చైతన్యం లేదా ఆత్మ యొక్క కలయిక అని అర్థం తెలియచేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్కృతులతో ఈరోజు (జూన్ 21) మానవ శ్రేయస్సు మరియు ప్రకృతి మధ్య సామరస్యానికి చిహ్నంగా పరిగణించబడుతుందన్నారు. 2014లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైనప్పటి నుండి, మానసిక, భౌతిక, క్రమశిక్షణను అభ్యసించడం వల్ల కలిగే సమగ్ర ప్రయోజనాలకు గుర్తింపు. క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలలో రక్తపోటు తగ్గడం మరియు రక్త ప్రసరణ మెరుగుపడటం వెన్ను నొప్పి తగ్గడం మరియు మెరుగైన ఏకాగ్రత మరియు శక్తి స్థాయిలు, ప్రశాంతత కలిగిఉంటుందన్నారు. పలువురు అధికారులు, పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వర రావు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



యోగాసనాలు వేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**ఆళ్లగడ్డ పట్టణంలోని కోట ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శనివారం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శైలజ, జూనియర్ సివిల్ జడ్జిటి.భాస్కర్, బార్అసోసియేషన్ న్యాయవాదులు,కోర్టుసిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యోగ గురువుసుబ్రమణ్యం వివిధ రకాల యోగాసనాలు వేయించి వాటి ఉపయోగాలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాసనాలు దినచర్యలో భాగంగా ప్రతినిత్యం ఆసనాలు వేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాను ప్రారంభిస్తే మనిషి ఆరోగ్యవంతమైన జీవితం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలోబార్అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్రీ నాధరెడ్డి, నీలకంఠేశ్వరం, సూర్యనారాయణ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణగిరి ఎస్ఐగా జి. కృష్ణమూర్తి నియామకం



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి ఎస్ఐగా జి. కృష్ణమూర్తి శనివారం భాధ్యతలు చేపట్టి, విధులలో చేరారు. అంతకు ముందుగా కృష్ణగిరి లోఎస్ఐగా పనిచేస్తున్న కె. మల్లికార్జునను కర్నూలు టౌన్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐగా భాద్యతలను చేపట్టిన జి. కృష్ణమూర్తిని స్వాగతిస్తు, బదిలీపై వెళుతున్న ఎస్ఐ కె. మల్లికార్జునకు పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎస్ఐ జి. కృష్ణమూర్తి మాట్టాడుతు మట్కా, పేకాట వంటి ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# యోగా దిన చర్యలో భాగం కావాలి

**బనగానపల్లెరూరల్ మేజర్,న్యూస్ః** యోగా దిన చర్యలో భాగం కావాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఒ మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారంనాడు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్‌పి డిప్యూటీ సిఈఒ సుబ్బారెడ్డి, ఎంపిడిఒ బి.వి రమణ, తహశీల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. యోగా గురువు తిరుమలయ్య అధికారులతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఈ.ఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ప్రతి ఒక్కరూ రోజుకు ఒక అర్థగంట యోగాసనాలు వేసి ఎలాంటి రోగాలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ సాయిక్రిష్ణ, ఫారెస్ట్ అధికారి రమణ గౌడ్, పశువైద్య అధికారి బ్రహ్మానంద రెడ్డి, విద్యుత్ ఎ.ఈ సజ్జప్ప, ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు.




# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం..మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం దేనునిర్వహించారు.నిత్యంయోగా చేయడం అలవాటు చేసుకోవాలని మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని మండల టిడిపి కన్వీనర్ కాత రమేష్ రెడ్డి సూచించారు. మానసిక శారీరక ఒత్తిళ్లను యోగా దూరం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని చెప్పారు.అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారంజిల్లావ్యాప్తంగా యోగా దేను ఘనంగా నిర్వహించారు. మిడుతూరులో ఆదర్శ పాఠశాల కేజీబీవీ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపలు ప్రాంతాల్లో యోగా దినోత్సవం నిర్వహించారు.




ఆదర్శ పాఠశాలలో యోగా దినోత్సవం వేడుకలు

ఆదర్శ పాఠశాలలోజరిగిన యోగా దినోత్సవాల్లో ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని సూచించారు. ఎంపీడీవో దశరథ రామయ్య మాట్లాడుతూ యోగా అనేది శారీరక దృఢత్వానికి మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా దోహదపడుతుందన్నారు. యోగ ఆరోగ్యంగా ఉండడానికి మంచి అవసరంగా ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని సూచించారు విద్యార్థులు చదువుతోపాటు యోగాలో ముందుండాలని ప్రతిరోజు ఉదయం యోగా చేయడం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె అన్నారు. ఎంపీడీవో దశరథ రామయ్య ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంఈఓలు శ్రీనాథ్, ఫైజునిసా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి.టీ శ్రీదేవి,కేజీ బీవీ ప్రిన్సిపల్ విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ సింగ్,విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి డీలర్‌లక్ష్మీనారాయణ మాజీఎంపిటిసి నారాయణ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పాములపాడు మండల పరిధిలోని సచివాలయాలు పాఠశాలలలో ప్రత్యేక అధికారి రాజు, తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్ర శేఖర్, ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో వారంతా యోగాసనాలు ప్రాణాయామ సాధనచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధునిక జీవనశైలి..వేగవంతమైన జీవితం, ఒత్తిడితో కూడిన జీవన విధానం, కలుషితమైన నీరు గాలి, ఆహారం వలన ఎన్నో విషపదార్థాలు ప్రమాదకరవుతున్నాయని..వాటి వల్ల వివిధ రకాలైన యాసిడ్స్ మన శరీరంలో కూరుకుపోయి అవి మన జీర్ణవ్యవస్థ మూత్రపిండాలు, ఊపిరితిత్తులు గుండె తదితర భాగాల మీద దుష్ప్రభావాన్ని చూపుతూ అనారోగ్యాలకి సమస్యలను తెచ్చిపెడుతుందన్నారు. ఈ సమస్యలను పూర్తిగా తగ్గించుకోవాలంటే యోగ సాధన ఒక్కటే సులువైన మార్గమని.. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్నారు. ఆరోగ్య మైనటువంటి శరీరము మానసిక స్థితులను మన ఆధీనంలో పెట్టుకోవడానికి ప్రతిరోజు యోగాను అభ్యసించాలన్నారు. తద్వారా అందరూ ఆనందం, ఆరోగ్యం పొందాలని వారు పిలుపునిచ్చారు ఏపీఓ అలివేలు మంగమ్మ,ఏపీఎం ఉమామహేశ్వరి,ఆయుర్వేదవైద్యఅధికారిని సావిత్రి, మోడల్ స్కూల్‌ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, ఆశ వర్కర్లు , అంగన్వాడి సిబ్బంది,యోగ సాధకులు మరియు పాల్గొన్నారు.



# యోగాతోనే మనస్సు తేలిక పడుతుంది



గోనెగండ్లలో విద్యార్థులు ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ధ్యానం, యోగా తోనే ప్రతి ఒక్కరికి మనస్సు తేలిక పడుతుందని ఆదోని డీఎల్పీవో నూర్జహన్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్డి అనంతశయన అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా మండల కేంద్రమైకన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం ఏడు గంటలకు ఉద్యోగలు, అధికారులు, విద్యార్థులు ధ్యానం చేయించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో నూర్జహన్ మాట్లాడుతూ ఏపీని యోగాంధ్రగా గుర్తించారని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యోగా, ధ్యానం ద్వార కలిగే లాభాలను ఆమె మివరించారు. యోగా అనేది నిరంతర ప్రక్రియ అని అన్ని గ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు. అలాగే ప్రవేట్ పాఠశాల శ్రీరామ స్కూల్ నందు విద్యార్థులు ఉపాధ్యా యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రమాణేశ్వరరావు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, ప్రభుత్వ వైద్యులు రంగారవళి, ఎంఈవో రామాంజినేయులు, నీలకంఠ, సతీష్, పలు గ్రామాల కార్యదర్శులు, వెలుగు సిబ్బంది. సచివాలయ ఉద్యోగులు ఇతర అధికార లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** 11వ అంతర్జాతీయ యోగా డే వేడుకలు శనివారం మండలంలోని 155 స్థానాలలో యోగాసనాలతో ఘనంగా జరుపుకున్నారు. యోగాంధ్రలో భాగంగా మడల కమిటీ ప్రతినిధులు ఎంపిడిఓ సుహాసినమ్మ, తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఈఓఆర్‌డి రవికిషోర్, హోమియో వైద్యాధికారి భారతి, ఎంఈఓ-2 రమేష్, ఏపిఓ లక్ష్మన్నలు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ తమకు కేటాయించిన స్థానాలలో యోగాసనాలు వేస్తూ కనిపించారు. 155 మంది ట్రైనర్ల పర్యవేక్షణలో పాఠశాలలు, సచివాలయాలు, ఆర్‌బికేలు, పంచాయితీ కార్యాలయాలు, గురుకులాలు తదితరాలతో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు, పొదుపు మహిళలు, ఉపాధి కూలీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాల సాధన చేశారు. మండల ప్రత్యేక అధికారి శ్రీశైలం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు స్థానిక కేజీబివిలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని పర్యవేక్షించి తాను యోగసనాలు వేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :**
యోగాతో శారీరకంగా, మానసికంగా దృడంగా ఉంటారని పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ ఆలంకొండ ఎస్‌కె. నభిసాహేబ్ అన్నారు. మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో కస్తూర్బా పాఠశాలలో జరిగిన 11 అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్బంగా ఎమ్పీడిఓ జి. మోహన్ కుమార్, తహసీల్దార్ ఎం. ప్రకాష్ బాబు, కృష్ణగిరి మండల టిడిపి అధ్యక్షులు కటార్‌కొండ మర్రి శ్రీరాములు, నాయకులు మధాపురం యు.గురుస్వామి, బోయబొంతిరాళ్ళ రఫి, కస్తూర్బా ప్రిన్స్‌పాల్ పి.చైతన్య స్రవంతి, ఎంఇఓ 2 మద్దయ్య, ఆ పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థీనీలు ఇంకా పలువురు పాల్గోన్నారు. అనంతరం కృష్ణగిరి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన యోగ కార్యక్రమంలో స్థానిక నాయకులు పి. దామోదర్ నాయుడు, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆ పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, కృష్ణగిరి గ్రామస్థులు పాల్గొన్నారు.



సూర్య



# స్వర్ణాంధ్రా.. స్వచ్ఛఆంధ్రాలో.. మొక్కలు నాటిన కలెక్టర్



చెట్లు నాటుతున్న కలెక్టర్ రాజకుమారి, అధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతి ఒక్కరు పాల్గొని మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డు ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర అనంతరం మార్కెట్ యార్డులోని పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించి మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా రెవె న్యూ అధికారి రామునాయక్, కమిషనర్ శేషన్న, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జనవరి మాసం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరోగ్యక రమైన, ఆనందకరమైన స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించాలన్న సంకల్పంతో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగాంధ్ర జరిగిన ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో నంద్యాల జిల్లాను స్వచ్ఛమైన, ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

# ప్రతి కేసు నిరూపణలో చిత్తశుద్ధితో పని చేయాలి

### – జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రతి కేసు నిరూపణ చేయడానికి చిత్తశుద్ధితో పని చేసి, బాధితులకు న్యాయం చేసే విధంగా కోర్టు కానిస్టేబుళ్లపై నిజాయితీతో కూడిన బాధ్యత ఉంటుందని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా అన్నారు. శనివారం బొమ్మలసత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కన్వరెన్స్ హాల్‌లో స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్‌బీ పోలీస్ అధికారుల సమక్షంలో కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందితో పెండింగ్ కేసుల స్థితిగతులపై ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు చేయడం, ముద్దాయిలను అరెస్టు చేయడం, చార్జ్‌షీట్ వేయడం ఒక భాగమైతే, కోర్టులో విధి విధానాలను సరిగ్గా పాటించి కేసును నిరూపణ చేయడంలో కోర్టు కానిస్టేబుళ్లదే కీలకమైన బాధ్యత అని అన్నారు. చిత్తశుద్ధితో పని చేసి బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు. నాన్‌బెయిల్ వారెంట్స్, పాత పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పెండింగ్ కేసుల విచారణ పూర్తి అయ్యేటట్లు కోర్టు సూచనల మేరకు పని చేయాలని అన్నారు. కేసు విచారణలో సాక్షులు, సాక్ష్యాధారాలు, రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు కోర్టులో పొందుపరచాలని అన్నారు. విధులు సమర్థవంతంగా నిర్వహించి బాధితులకు న్యాయం చేసే విధంగా పని చేసి పోలీస్ శాఖ ప్రతిష్టతను ప్రజల్లో పెంపొందించేలా నడుచుకోవాలని అన్నారు. నిజాయితీగా పని చేసేవారికి రివార్డులు, చట్టాన్ని అతిక్రమించేవారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా

## ఎల్లార్తి వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణకు భూమి పూజ



భూమి పూజా కార్యక్రమంలో నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామం వద్ద ఉన్న ఎల్లార్తి వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణకు శనివారం టీడీపీ నాయకులు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.టీడీపీ మాజీ రాష్ట్ర నాయకుడు చిన్నహ్యాట శేషగిరి తనయుడు అశోక్ ట్యాంక్‌ను నిర్వహణ కోరకు టెండర్‌ను దక్కించుకున్నారు.ట్యాంక్ నుండి ఆయా గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు మోటార్ స్విచ్ ఆన్ చేశారు.పూజా కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి,కన్వీనర్ తిప్పయ్య,నాయకులు దుర్గయ్య,దాసరి సీతయ్య,ఎల్ఐస్వామి,వీరేంద్ర,ఖాదర్‌బాషా,హెబ్బటం ఉప సర్పంచ్ సవారప్ప,మల్లికార్జున,కురువ గోపాల్,నాగయ్య,శేక్షావలి,కాళప్ప,నాగేంద్ర,భాస్కర్,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా చేయాలి



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన జీవితం కోసంంగా చేయాలని జనసేన ఇంచార్జీ లక్ష్మన్న పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీహెచ్ పాఠశాల ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండలస్పెషల్ అధికారిణి అనురాధ, సీఐ రామాంజులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంపయ్య, జనార్ధన్ రావు, వీఆర్ఓ ఉపేంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రమీలమ్మ, రవీంద్ర, కృష్ణ, పరబ్రహ్మ , తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రాలయం మండల పరిధిలోని మంత్రాలయం, వగరూరు,బూదురు, నరసాపురం, కాచాపురం, మాలపల్లి, రచ్చుమర్రి, కల్లుదేవకుంట, సింగరాజహళ్ళి, తదితర గ్రామాల్లో యోగాసనాలు నిర్వహించారు.

# అనుమతి ఉన్న విత్తనాలనే అమ్మకాలు చేయాలి

### – విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

### – ఏవో ప్రసాదరావు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అమ్మకాలు, కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి ఇ ప్రసాదరావు అన్నారు. శనివారం పట్టణంలో విత్తన దుకాణాలను ఏవో ప్రసాదరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, విత్తన నిల్వలను



దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో ప్రసాదరావు

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన నాణ్యత ప్రమాణాల కోసం పత్తి విత్తన నమూనాలను విత్తన పరీక్షా కేంద్రానికి పంపించడం జరిగిందని అన్నారు. అలాగే హెచ్‌టీ కాటన్ స్ట్రిప్ టెస్టింగ్ నిర్వహించారు. రిజిస్టర్, బిల్లు బుక్స్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఎంఆర్‌పీ రేట్ల కంటే అధికంగా విక్రయించరాదని అన్నారు. ప్రతి రైతుకు బిల్లు తప్పని సరిగా ఇవ్వాలని అన్నారు. విత్తన చట్టం నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆరోగ్యానికి యోగా చక్కటి మార్గం

### అందరితో కలిసి యోగాసనాలు చేసిన ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఆరోగ్యానికి యోగ ఒకటే సరైన మార్గమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ కచ్చితంగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కాలేజీ మైదానంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగ ఆసనాలు ప్రజలు విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వల్లఆరోగ్యంతో పాటు ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. మరుతున్న కాలానికి అనుగుణంగా శ్రమించే శక్తి ప్రతి ఒక్కరిలోనూ క్షీణించిపోతుందని, దాన్ని పెంపొందించుకునేందుకు ప్రతిరోజు యోగ సాధన అవసరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఎంతో కృషి చేశారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం నెల రోజులపాటు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నటేకూరులో స్వర్ణాంధ్రా-స్వచ్ఛాంధ్రా

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలంలోని చిన్నటేకూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్‌లు మొక్కలను నాటి ర్యాలీ నిర్వహించారు. కల్లూరు ఎంపిడిఓ జివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ చేశారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ నగేష్, ఆయుష్ డా. రజాక్, చిన్నటేకూరు పంచాయతీ కార్యదర్శి గోవిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



యోగాసనం వేసిన ఎమ్మెల్యే గౌరు చరిత

**యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి :** నగరంలోని 19వ వార్డు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ పార్కులో సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని ప్రసంగించారు. యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని, అందరు ప్రతిరోజు యోగా చేసే మనసు నిలకడగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం :** నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా న్యాయమూర్తి కబర్ది న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందితో కలిసి యోగాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు లక్ష్మీ రాజ్యం, సరోజమ్మ, బార్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బి.సిని కలిసిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శనివారం నాడు విశాఖ పట్టణం లోని అంతర్జాతీయ యోగా దినో త్సవం విజయవంతంగా ముగిం చుకొని విజయవాడకు వస్తున్న క్రమంలో రాజమండ్రి గెస్ట్‌హౌస్‌కు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్దన్ రెడ్డిని ఆర్.అండ్.బి శాఖ జిల్లా ఉన్నతా ధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాజమహేంద్రవరంలో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు గుంతల రహిత రహదారుల మరమ్మత్తుల్లో సాధించిన పురోగతిపై ఆర్.అండ్.బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంత్రి బి.సిని కలిసి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు ప్రతిపక్షం వైఫల్యంపై చర్చించడం జరిగింది.



మంత్రి బి.సితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి